# ఆనందలోకం

శ్రీ పంచాగ్నుల శ్రీరాములు.

నే నేనుకూడా ఓవ్యక్తినని చెప్పుకోవడానికి యిప్పుడిప్పుడే సాహసిస్తున్నాను. ఇందాకా అజ్ఞాతవాసం అనుభవిస్తూ అనామకుడిగా వుండేవాణ్ని. ప్రపంచం శూన్యంలా కనుపించేది. మనుష్యులు వృశ్చికాల్లా అగుపించేవాళ్లు. సంఘంలో తావుకూడావుండేది కాదు. పశుసమూహాలు ప్రాణస్నేహితుల్లా-ఆనందంగా-ఆదర్శంగా గోచరిస్తూవుండేవి. అయితేనేం?—మానవ ప్రపంచానికి దూరుణ్ణి. ఏపని చేయడానికిగాని సాహసించాలంటే వద్దురా భగవంతుడా అనుపించేది.

ఇటీవలనా అదృష్టంబాగుండో, లేక ఆదేముడికి దయిగలిగో కొన్ని మార్పులు జరిగాయి. కొంతమంది వ్యాసకారులు నడుము కట్టి నిలచారు. వారికి పత్రికా సంపాదకులు మార్గదర్శకులైనారు. వారిలోనుండి ఓదివ్యజ్యోతి వెలిగింది-ఆవెలుగు నావేపు ప్రసరించింది. ఇప్పుడు నేను దగద్ధగాయమానంగా వెలిగిపోతున్నాను. నా వుద్దేశాలకు-వూహాలకు-పోహాలకు ఒకప్పుడు శూన్యమైన యీప్రపంచంలోనే రహదారిమార్గాలు యేర్పడుతూ వున్నాయి. జీర్ణించిన సాహసానికి వుత్సాహోద్రేకాలు చిగురుపెట్టుతున్నాయి. ఇంతదాకా నాకు మార్గదర్శకులైన పైవారికి యిక్కడున్నుంచి నేనే మార్గదర్శిగావుండి జయభేరి మ్రోగించబోతున్నాను. క్షమింతురుగాక!

ఇంక అసలు కథకువస్తాము. నేను వుత్తమవంశంలోనే పుట్టాను. బియ్యేవరకు చదివానుకూడ. పైన పుట్టుకతో గాకపోయిన వుపనయనంతో సంపన్నులకు పుత్రుణ్ని అయినాను (అంటే దత్తుపోయినానన్నమాట) కాబట్టి నవనాగరికులు నే చెప్పబోయె నాచిన్ని జీవితాన్నిగురించి ప్రేలుముడవాల్సిన అగత్యముండని భావిస్తాను (యెవరైన అలాంటివాళ్లుంటే).

మాది ఓపల్లెటూరు-ఓచిన్న కుటుంబం. మానాన్న నేను మా అమ్మతప్ప యింకెవ్వరులేరు. నా వుపనయన మయిన రెండు సంవత్సరాలకు నా ప్రస్తుత తల్లిదండ్రులకు వారి అదృష్టాన్నే అనుకోండి లేక నాసుకృతంవల్లనే అనుకోండి అకాలకుసుమం వకటి పూచింది (అది కూతురు).

నిజం చెప్పొద్దు, మా నాన్నగారి పూర్వీకులు అష్టకష్టాలు అనుభవించారు. మానాన్న కమామిషులోనే యింత కుడువకూడూ కట్టుబట్ట లభించాయి. చెమటకార్చి పదివేల రూపాయలదాకా రొక్కం సంపాదించాడు. అయితేనేం?—మా చెల్లిపెండ్లికి దాదాపు అంతా పూడ్చిందన్నమాటే. ఎందుకయిందంటారేమో?-

అందరికీ తెల్సిన విషయమేగా కట్నాలమాట! ఇంతకు నాచెల్లి మీద వారికుండే ప్రేమ అలాంటిది. స్వగర్భంగాదు మరి?-

మాచెల్లి (చెల్లెలు) నాకంటే యెనిమిది సంవత్సరాలు చిన్న. ఎఱ్ఱతోలు-అందకత్తె అనికూడా చెప్పాల్సొస్తుంది. పైనసూత్ర గ్రాహికూడాను. మానాన్నకూడా నవనాగరికుల్లో చేర్చదగినవాడే కాని కొన్ని పూర్వాచారాలు పిశాచాల్లా పట్టి వేధించుక తింటూ వచ్చాయి. కాబట్టి యెనిమిదో యేటే శాస్త్రోక్తంగా ఆరువేల కట్నం చెల్లించుకుంటు మహా వైభోగంగా చేశాడు వివాహం నా చెల్లికి. మాబావకూడ మెట్రిక్యులేషను వరకు మిడికిన ఘటమే. గొప్పభూస్థితి కలవాడు. ఎన్నుంటేనేం?—స్వబుద్ధి శూన్యం ఉపరి పిలకజుట్టు-బిళ్లగోచీలు ఆయనగారి జీవితాన్కి రమావధిగా వుండి పోయినాయి. ఎల్లైతేనేం యీడుజోడు (శాస్త్రోక్తంగా 25 సం) మట్టుమర్యాద-భోగ భాగ్యాల విషయంలో యీ వివాహం నాకూడా కొంతనచ్చింది.

తరువాత మూడు సవంత్సరాలకు

నా బలవంతాన్నైతేనేం, నవనాగరికత భావాలు మా నాన్నలో వుంటాన్నేమి మాచెల్లికి ప్రైవేటు చెప్పించాము. మరుసటి వత్సరం థర్డుఫారంలో ప్రవేశపెట్టాము. వయసుకు చిన్నదైనా మాష్టర్ల మెప్పుపడుస్తు ఆయేడు ప్యాసయింది. అప్పటి కింకా పదకొండు సంవత్సరాలే వయసు. ఈలోపల బావవాండ్లంతా పిల్లను చదువువద్దంటేవద్దు అంటూ లెక్కలేనన్ని వుత్తరాలు కుక్కారు. కడకోరోజు మా మామవచ్చి చదువువద్దని ఖండితంగా చెప్పేశాడు. ఒప్పుకోకుంటే మాయింట్లో పచ్చిగంగైనా పుచ్చుకోనన్నాడు. ఎప్పటికైనా వాండ్ల పిల్లగాని మనపిల్ల అవుతుందా అని మానాన్న సరే నన్నాడు. నాకు యిష్టంలేదుగాని-ఏం చేస్తాను?-

అది నాకు పోర్తు యియరుక్లాసు. యూనివర్సిటి యగ్జామినేషన్లు వారంరోజుల్లోకి వచ్చాయి. అంతవరకు పరీక్షల్లో యెన్ని క్లాసులు, యెన్ని డిస్టింక్షన్లు పొందినాగాని రాబోయే పరీక్షకు చదువక తీరుతుందా! తీవ్రంగానే స్టడీస్ సాగించాను. చెఱుక్కు గణుపులు మల్లె మానవాభివృద్ధికి అడుగడుక్కు గండా లుంటుంటాయి. ఇంతలోకే మా నాన్నవద్దనుంచి వుత్తరంవచ్చింది. 'మీ బావకు యిటీవల తీవ్రంగా జబ్బుచేసి కొంచెం నెమ్మదిగా వుందికాని పరీక్షలైన వెంటనే రావాల్సింది' అని వుంది. నాకు గుం[illegible]గా రాయిపడినట్లైంది. నా చెల్లెకి నాకు వుండేప్రేమ అలాంటిది.

ఆరోజే పరీక్షలు పదిగంటలకు మొదలు పెట్టుతారు. భోంచేసి తొందరగా వస్తామని సైకిలుమీద హోటలుకు బయలు

చేర బోతున్నాను. ఇంతలోకి పోస్టు బంట్రోతు పరుగెత్తుకుంటు వచ్చి 'టెలిగ్రాం బాబూ మీకు' అంటు ఇచ్చిపోయాడు. ఆత్రంతో విప్పిచూచాను. చేతులు వణికాయి-కండ్లు పచ్చగా తిరిగిపోయాయి-శరీరం అచేతనత్వం పొందింది. క్రింద పడిపోయానే అనుకోండి. కొంతసేపాగి మేడపైన గదిలోకి వెళ్లి తెరచాను. 'మీబావ యీవుదయం-దివంగతు...' అని వుంది. గోడపట్టుకొని రోదనం చేశాను. మైకంక్రమ్మి కూలబడి పోయాను.

గంటసేపటికి స్పృహగలిగింది. ఆ వివాహం రోజు జ్ఞాపకం వచ్చింది. నాచిన్నిచెల్లి భావిజీవితం కండ్లకుగట్టింది. అది వక మహా సముద్రం-మొసళ్లు, తిమింగలాలు యింకాయిలాటి నీటి జంతువులు రణగుణధ్వానాలు నింగిముట్టేట్టు భీకరాకారాల్తో గంతులువేస్తు పెద్ద జంతువుల భక్షిస్తు వున్నాయి-కొన్ని తప్పించుకొని పోతూ వున్నాయి. ఇంక కండ్లుతెరచి వుండలేక పోయాను.

ఎట్లాగైతేనేం గుండె రాయిచేసుకొని పరీక్ష నాల్గురోజులు గడిపేను. ఆ సాయంత్రంమే వూరికి ప్రయాణం. చేరాను. వున్న నల్గురి బంధుగుల్తో నేను దుఃఖించాను. శలవు మూడునెలలు యింటి వద్దే గడిపాను దుఃఖసముద్రంలో.

కాలచక్రం తిరిగింది. దుఃఖానికి నాకుమధ్య క్రమేణ తెరలు గట్టుతువచ్చాయి. ఎన్ని మార్పులు జరిగినాకూడా నాచెల్లెనిచూచినప్పుడు మాత్రం దుఃఖతరంగాలు వుప్పొంగివస్తువుండేది. ఏం చెయ్యను?-దైవకృతం!

ఇంతలోకి రిజల్ట్సు వచ్చాయి. గ్రూపు తప్పాను.

అప్పుడు నాకంత సంకటంగా వుండిందిగాదు. ప్రస్తుత పరిస్థితుల్ని విచారించుకోమన్న లాంగ్‌మన్ గారి వచనాలు జ్ఞాపకం వచ్చాయి. మరల సెప్టెంబరు పరీక్షకు తగిలాను. అనుకున్నట్లే క్లాసువచ్చింది. దీన్తో వెనుకటిచింత చాలభాగం గతించింది. వుద్యోగంకోసం తీవ్రప్రయత్నాలు సాగిస్తువున్నాము. ఇంతలోకి మావూళ్లో కలరా వ్యాపించింది. ఊర్ని చాల మటుకు వూడ్చింది. అబ్బ...చెప్పలేను.........మాతల్లి దండ్రులు...... ప్రకృతిలో లీనమైపోయారు. వారి వుత్తర ఖర్మలకు మిగిలినకొస్తో గవ్వో వ్యయమైపోయింది. నేను నాచెల్లి మిగిలినాము. అప్పటి మాస్థితి విచారించుకుంటే మాతల్లి దండ్రులు అనుసరించిన మార్గమే మంచిదనిపించింది. అంతవరకు రాజాగా బ్రతికిన మాకు పొట్టకూడు కరవైంది. ఉద్యోగవిషయం అనుకుంటే గగనకుసుమమల్లా కనుపించింది.

ఇప్పుడు మాకో పెద్ద క్లిష్టసమస్య అడ్డుకుంది. ఉదరపోషణం చేసుకోవాలి- గౌరవం కాపాడుకోవాలి- నల్గురిలో సంచరించడం తెలియాలి. యీదు చూద్దామా అంటే ప్రపంచజ్ఞానం కొఱత; అనుభవంకొద్ది. ఇంతవరకు గుళ్లో లింగంలా ఆయిపోయె మా జీవితం. సంసారం సాగరం అంటారు. ఏలా యీదాలి?...

Where there is a will, there is a way అన్న మాటలు కర్ణపుటాల్లో ప్రతిధ్వనించాయి. దేముడిచ్చిన తెల్వితేట లుపయోగించి పత్రికలకు వ్యాసాలు వ్రాయాలనుకున్నాను. వ్రాసిపంపించాను కూడ. పత్రికాధిపతులకు అనుగ్రహం గలిగింది. బహుమానాల్తో సహా మరో వ్యాసం పంపండి మీరుదయవుంచి' అంటూ వుత్తరాలు వచ్చాయి. స్వప్రయత్నాలు చేసుకునేవాండ్లకు దేముడు సాయము చేస్తాడు అన్న మాట అసత్యమౌతుందా! నెలకో యిరువది రూపాయల దాక ముట్టుతూ వచ్చాయి. సుఖంగ కాలంక్షేపం చేయసాగాము.

ఇంతలోకి మాచెల్లెకి పదునాల్గోయేడు రావడం ప్రథమ రజస్వలకావడం ఒకే రోజు సంభవించాయి. ఆరోజు నాల్గు వేడి కన్నీటిబొట్లు రాల్చాను ముండ్లచెట్టున పండ్లులా అయిపోయింది గదా ఆమె జీవితం అని. ఇరుగు పొరుగు యిండ్ల అమ్మలక్కలు వాండ్ల ఆచారాల ప్రకారం ఆనాల్గు రోజులు నాటినుంచి నా మనసులో ఓపెద్ద ఆందోళనం బయలుదేరింది. నాచెల్లి భావిజీవిత సమస్య తప్ప మరోటి కొదనుకోండి ప్రస్తుతం. ఎవరితో చెప్పుకుంటే యెవరు ఆలకిస్తారు యీ వ్యర్థజీవి మాటలు నాచెల్లి చూద్దామా అంటే కనుదెర్వని ముగ్ధ (నాదృష్టిలో). మనసులోవున్న విషయం మరొకరితో చెప్పుకోవడమే మానవ ప్రకృతైపోయె. నాకు నాచెల్లి, నాచెల్లికి నేను తప్ప మరో ప్రపంచం గోచరించలేదు. ఎట్లాగైతేనేం ఆమె ముద్దు మాటల్లావుండే తేనెను జుర్రుకుంటూ మాజీవితనావను కష్టతరంగాల్లో గడుపుతూ వచ్చాము.

అక్కడ్నుంచి ఆమెను కూడా యీ విశాల ప్రపంచంలో ఓవ్యక్తిని చేయా లనిపించింది. హిందీ నేర్పించాను. కొన్ని పరీక్షలు రెగ్యులరుగా ప్యాసైంది. దీనికితోడు ఆంధ్ర ఆంగ్లభాషలో కూడ కొంతవరకు కృషిచేయించాను. సర్టిఫికెట్లు లేకపోయినా ప్రస్తుతపు యస్. యస్. యల్. సి లకంటే కుడిచేయే ననిపిస్తుంది. వీటితో తహ నాగరికత కూడా క్రమేణా వృద్ధి పొందుతూవచ్చింది. అంధకార లోకంవిడిచి సూర్యగోళం చెందినట్లు కనుపించింది నామనసుకు రెండు సంవత్సరాలోనే యిన్ని మార్పులు జరిగాయి.

ప్రపంచం మహా చెడ్డది సుమో; మానవులు గ్రుడ్డివారు. "ఓయమ్మ చూచావుగాదూ యీవిచిత్రం- యెంతలోకి యెంతైందో! యీయిస్త్రీ చీరలు- యీ నాజూకు రవికలు- యీసోకు చేయడాలు- యీకులుకు- యీచెణుకు- యీ తాలకం- యీకిరస్తాని దానిలాం [illegible] గావడం. యెందుకు చెప్పు మొగుడు పోయిన ముండకు,

ఎప్పుడు ఆ చేత్తులో పుస్తకాలు- చదువు- సంధ్యయెందుకు చెప్పు పురుట్లో ముండమోసిన విధవకు, పేరన్నోమ్మాయ్, యింకో విషయం, చూచావో లేదో కాని. ఆనవ్వు- అమాటలు- ఆ యెకచెకం. సిగ్గు బిడియంవదిలేసి. అనైన్నతే మాత్రం ఆలాచరించడమా? నాకు ముప్పైఏయేండ్లు వచ్చాయిగాని మా అన్నయ్యతో ముఖాముఖి నాల్గు మాటలు మాట్లాడాలంటే మనసు పుట్టదమ్మ" అని మావూరి అమ్మ లక్కలు నీళ్ల రేవు దగ్గర సాయంత్రం అనుకునే మాటలు ప్రతిదినం షికారువెళ్లి నప్పుడు వినివిని విసుగుపుట్టింది. లోకులు కాకులుగ నా అనుకునేవాడ్ని, కడను రోజు పొరుగింటి పుల్లమ్మ మాయింటికి వచ్చింది. ఏభైయేండ్ల ముత్తైదువ- ఆరుగురు బిడ్డల తల్లి. "అబ్బాయి యీ విచిత్రం, యీపచ్చిబూతా యెప్పుడు లేదు నాయినా మీ యింట నేను మీతాతల కాలంనుంచి చూస్తువున్నాను గాని, అమ్మాయి కెందుకు నాయినా చదువు? ఆడ జన్మం అంటేనే గాడిదలా చాకిరీచేసి బ్రతకమని అర్థం. పైన పుట్టు విధవ అసలు వెంట్రుకలు తీయించక పోవడమే తప్పనుకో, పోనీలే యేదో చిన్న పిల్ల కదా అని వూరుకుంటే యీదిరసు- యీవాలకం యెందుకు చెప్పు. ఎదో నాయినా పెద్దదాన్ని కాబట్టి చూస్తుచూస్తు వూరుకోలేక తోచినమట్టుకు వాగేను. మరోవిధంగా తల్చుకో బోకు" అని బుద్ధులు చెప్పి రాటుకుంది. మసిలే దూళి నెత్తిన బోసినట్లైంది నా కప్పుడు. ఏం చేయను?—సరేనని తలవగ్గాను.

ఈ విషయాలన్ని గూఢంగా ఆలోచించేకొలది మావూరు నాకు ముళికి గాంటలా కనుపించింది. అక్కడి జనులు మా ప్రాణాలకు కీటకాల్లా అగుపించేవాండ్లు. మాయిల్లు బోనులా కనుపించింది. ఇంక అక్కడవుంటే అన్ని విధాల నష్టమనుకున్నాము. మీవూరు వదలడంలో యేమాత్రం నష్టం కనుపించలేదు. సరికదా మా భావి జీవిత వృక్షం పుష్పిస్తున్నట్లు కూడా గోచరించింది. మర్నాడే మద రాసు చేరుకున్నాము.

అక్కడచేరి నప్పటినుంచి పత్రికల్లో వ్యాసరచనవల్లైతేనేం, వ్యాసరచనవల్లైతేనేం నెలకు నలుబది రూపాయలు గిట్టుతూ వచ్చాయి. వ్యాస రచనలో నాచెల్లికూడా నాకు చేదోడువాదోడుగా పనిచేసినా వ్యాసాలకు మెఱుగేన్తూవుంది.

ఇప్పటికి వివాహాల విషయం విచారించడానికి సావకాశం చిక్కింది. అయితే యెలా తీర్మానం కావడం. వితంతు వివాహాలకు కూడా స్థితిమంతులు కావాలని వచ్చె. అదేం అనుకుంటే అయ్యో పనా. పదిరూపాయలైనా గవర్నమెంటు వుద్యోగమైతే బాగుండేది. అదీ లేకపోయె. నా చెల్లివంక చూస్తాను. నావంక చూచుకొంటాను. ఇద్దరి విషయంలో గూడ బెంగ తటస్థమైంది. ఇలా రెండుమూడు మాసాలు కొట్టుకులాడాను.

ఈలోపు నా మనసులో ఓ విధమైన చలనంగలిగింది. దినముల పేరట నా చెల్లిలో గూడ అదే మార్పు గోచరించడం మొదలెట్టింది. ఇద్దరం ఒక్కొక్క మారు వెఱ్ఱిగా చూచుకునే వాడ్లం—వెకిలిగా నవ్వుకునే వాండ్లం- ఏమేమో మాట్లాడుకునే వాడ్లం. ఇదివరకున్న ప్రేమ యింకో విధంగా మారిపోయింది. చిన్నప్పుడెప్పుడు ముద్దు పెట్టుకొన్నానో మరల యీ కాలానికి ఆ భాగ్యం, ఆ ఆనందం లభించాయి. ఈ ఆనందంలో సుపర్లెటీవ్ డిగ్రి యైక్యమైంది. ఇంత వరకు స్త్రీపురుష బేధాలు లేకుండా చరించిన మాలో యిప్పుడు లింగబేధాలు గోచరించాయి. ఎంత జరిగినా మనసులోనే సుమా! పైకి మూత్కుం.

ఇది సదుద్దేశం గాదని నాకు తోచింది. ఇంద్రియనిగ్రహం చేసి సన్యసిద్దామనే చూచాను. కాని అది మనవశ మౌతుందా! ఇంక యిలా మూకీభావం ధరించి వుంటే పాకం చెడుతుందనుకున్నాను. కడకో రోజు 'చెల్లీ, నీకు పునర్వివాహం చేద్దామన్నాను. నీ యిష్టమేమిటి?' అని కూడా అడిగాను. 'నీ యిష్టమేమిటో నా యిష్టం కూడా అదే. నీ మనసులో యేముండిందో నా మనసులో కూడా అదే వుంది. నీవు యేమనుకున్నావో నేను అదే అనుకుంటున్నాను. తోటమాలివట్టి తెలివి తక్కువ వాడు. పూలమొక్కను తెస్తాడు—తోటలో నాటుతాడు — పాదుచేస్తాడు నీళ్లుపోస్తాడు— యెరువువేస్తాడు—ప్రాణంలా చూచుకుంటు సలక్షణంగా పోషిస్తాడు కూడాను. తానేం అనుభవిస్తాడు?—అది, పూలమొక్క. దినదినాభి వృద్ధిపొందుతుంది—నలువేపుల అల్లుతుంది... నేత్రానందంగా పుష్పిస్తుంది—కళకళ లాడుతుంది కూడాను. నోరా, వాయ నన్ను నీవే అనుభవించ మనడాన్కి?—అది తోటమాలి కనుగొనలేడు. "వాడి ఖర్మం!" అంటూ ఘాటుగా జవాబిచ్చింది మనసులో మర్మాన్ని వెలిబోస్తు. ఇంక నేను యేమి మాట్లాడలేక పోయాను

అది హేమంతకాలం- వున్నమ నాటిరాత్రి మీదుమిక్కిలి శీతల వాతలాలు చెలాయిస్తున్నాయి. చందమామ పిల్ల మేఘాల చాటునుంచి తొంగితొంగి చూస్తూ వున్నాడు. అదిస్తే వకృతమో, ప్రకృతి మర్యాదో, సుకృతమో దుష్కృతమో చెప్పలేను గాని మెల్లగా నా మంచంమీదినుంచి లేచాను. అడుగులో అడుగుపెట్టుకుంటూ వెళ్లినా కనకం మంచమీద వ్రాలాను.........

ఏం జరిగిందో యేమో ఆ కిటికిలో నుంచి తొంగిచూచే చందమామకే తెలియాలి. తరువాత రెండు గంటలకు చూచుకుంటే ఓకరి కౌగిళ్ళలో వొకరము పెనుగులాడ్తున్నాము.

తెల్లవారింది. కాలకృత్యాలు తీర్చుకొని పడక కుర్చీలో కూర్చున్నాను. రాత్రి విషయం మనసుకు వచ్చింది. 'కలా' యేం అనిపించింది. మనసు పరిపరి విధాల పోవడం మొదలెట్టింది. ముసి ముసి నవ్వుల్లో మల్లెపూలు కురుస్తూ పైట సవరించుకుంటు వచ్చిన నకకం ప్రక్కనుండే కుర్చీమీద కూర్చుంది. తల వంచుకొని. పది నిముషాల వరకు మౌనం. ఎవ్వరము మాట్లాడలేక పోయాము.

తరువాతమరుసటి నెలలోనే నలుబది రూపాయలమీద హిందీ మాష్టరు పదవి అబ్బింది. పైన యిప్పుడు మా కనకం నాల్గు మాసాల గర్భిణి. దేవకీ వసుదేవులకు మల్లె ఆ మహా విష్ణువే జన్మిస్తాడను కుంటున్నాము.

ఇంతకునే చెప్పభోయే దేమంటే పాపమో పుణ్యమో చేశాము. ఈశ్వరాజ్ఞో- ప్రకృతి మర్యాదో—స్వయం కృతమో జరిగిపోయింది. ఆనందలోకంలో అంతులేకుండ గంతులేస్తున్నాము. ఏవిధంగా కూడా మా సుఖానికి కష్టాలు సంభవించడం లేదు. మా తొలిప్రేమ మారినా కూడ చిగిర్చి, పూసి, పిందె, కాయ, ఫలాల్తో తులతూగుతూ వుంది. ఇరువురము కష్టసుఖాలు సమానంగా పంచుకుంటుంటాము. అన్యోన్యమనో భావాల్ని వెల్లడించుకొని వన్నె పెట్టుకుంటుంటాము. ఏకపత్నీ వ్రతం- పాతివ్రత్యం సక్రమంగా జరుపుకుంటున్నాము. పరలోకానికి వెళ్ళేప్పుడు కూడా ఆ భగవంతుడు మమ్మల్ని వేరుచేయడని నమ్ముతూ వున్నాము.

---


# అయః కాంత ద్రావకం

ధాతువృద్ధికి సేవింపదగినది ద్రావకము ఇనుము. ఇనుము తిన్నవారికి నీరసము, ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. కావున దీనిని సేవించుటచే భీమబలము సిద్ధించును.



ద్రావక సేవనమువలన గలుగు గుణములు.

ఉష్ణముచే వెంట్రుకలు రాలుకుండ ఆగును, కాలు చేతులు, కండ్లమంటలు పోవును, ముఖమునకు తేజస్సు నిచ్చును, వాతమును, ఉష్ణమును పోగొట్టును, కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పును పోగొట్టును ఆకలిని జీర్ణశక్తిని కలిగించును. సడలిన నరములకు సత్తువ జేయును. గుల్మము, గుండెనొప్పి కలవారు ఈ అయఃకాంత ద్రావకమును 8 రోజులు సేవించిననే జాలును. ధాతుపుష్టి లేని వారు 40 రోజులు పేవించిన జాలును.

(అర్ధ మండలం) 20 రోజులకు మందు 1-0-0.

(1 మండలం) 40 రోజులకు వచ్చుమందు 1-12-0.

ఆర్యన్ బుక్‌డిపో,

తిరువళ్ళిక్కేణి, :: :: మదరాసు.